

పరిగి: సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


యాలాల : అగ్గనూరు జడ్పీటీసీ పాఠశాలలో ఉపాధ్యాయులపై పూల వర్షం కురిపిస్తున్న విద్యార్థులు

# భావి భారత నిర్మాతలు ఉపాధ్యాయులు

- పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా టీచర్స్ డే వేడుకలు
- సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు నివాళులు..
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

పరిగి, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయులు భావి భారత నిర్మాతలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం పరిగిలో పరిగి, దోమ, పూడూరు మండలాల ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలకు ఉపాధ్యాయులే ఆదర్శమని చెప్పారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడం ద్వారా ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. పరిగి నియోజకవర్గం సైతం ఉన్నత శిఖరాలు అందుకునే విధంగా విద్యార్థులు తమ ఆలోచనలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పరిగి, దోమ, పూడూరు ఎంపీడీవోలు కరీం, మహేశ్‌బాబు, పాండు, మండల విద్యాధికారి హరిశ్చంద్ర, దోమ మాజీ ఎంపీపీ అనసూయ, కౌన్సిలర్ శ్రీనివాస్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**కొడంగల్:** కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడంగల్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషశ్రీ, ఎంఈవో రాంరెడ్డిలు మాట్లాడుతూ సమసమాజ నిర్మాతలు గురువులే కాబట్టి వారిని ఉన్నత స్థానంలో గుర్తించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని భారతి, వెంకటేశం, పరమేశ్వరి, భవాని, విజయరామారావు, వెంకటయ్య, రత్నకల, ఆశమ్మ, సుభాస్‌రెడ్డిలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురారివాశిష్ట, సెక్రటరీ కటకం శివకుమార్, కోశాధికారి వెంకట్‌రెడ్డితో పాటు లయన్స్ దాసప్ప యాదవ్, అశోక్ కులకర్ణి, ఏన్గుల భాస్కర్, దామోదర్‌రెడ్డి, జయతీర్థచారి పాల్గొన్నారు.

**వికారాబాద్:** జ్ఞాన మార్గమే లోకమనుగడకు మూలమార్గమని పులుసు మామిడి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్ తెలిపారు. మండల పరిధిలోని పులుసుమామిడి పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్‌కు విద్యార్థులు సన్మానం చేశారు.

**బొంరాస్‌పేట:** దుద్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంఈవో రాంరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో ఉన్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి జీహెచ్‌ఎం హరిలాల్, ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య, అనిల్‌కుమార్, బాకారం చంద్రశేఖర్, వెంకటయ్య, గోపాల్ తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.


కొడంగల్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం


బొంరాస్‌పేటలో..


బంట్వారం: రాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో..

**యాలాల:** మండల పరిధిలోని అగ్గనూరు జడ్పీ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమానికి బషీరాబాద్ ఇన్‌చార్జ్ ఎంపీడీవో, యాలాల ఎంపీవో యాదయ్య హాజరయ్యారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని బండవెల్కిచర్ల న్యూరవీంద్రభారతి పాఠశాలలో పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మాఆదర్శపాఠశాల చైర్మన్ లక్ష్మీమహిపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కులకచర్ల కేవీఎం పాఠశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవాన్ని నిర్వహించారు. చౌడాపూర్ మండల పరిధిలోనని హన్మాయపల్లి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు నిర్వహించారు.కులకచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్‌కుమార్ ఆద్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవాన్ని నిర్వహించారు.


బంట్వారం: బప్పాపూర్ పాఠశాలలో..

**బంట్వారం(కోట్‌పల్లి):** మండల కేంద్రంలోని కేజీబీవీ, బస్వాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్‌డే జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబీవి పాఠశాలలో వివిధ ఆటపాటలను నిర్వహించారు. బస్వపూర్ పాఠశాలలో ఉపాధ్యా యులను గ్రామస్తులు సన్మానించారు. కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు రాంపూర్ ప్రభుత్వ పాఠశాల, ఎన్నారం, మోత్కుపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

**ధారూరు:** సర్వేపల్లి చూపిన దారిలో నడుస్తూ క్రమశిక్షణతో కూడిన మంచి విద్యను అందించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహనికి పూలమాల వేసి నివాళుర్పించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాణిక్యం, గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, శివప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బిచ్చయ్య, సుదర్శన్, సోమశేఖర్, రాఘవేందర్‌గౌడ్,లక్ష్మయ్య, అంజయ్య పాల్గొన్నారు.


కులకచర్ల మండలంలోని ఘనాపూర్‌లో..


ధారూరు: సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


కులకచర్ల బాలికల ఉన్నత పాఠశాలలో ..

## మట్టి వినాయక ప్రతిమలు ప్రతిష్ఠించాలి


మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 5: ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు గురువారం తాండూరులో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల రంగులు, రసాయనిక పదార్థాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలతో ముప్పు వాటిల్లుతుందన్నారు. అందుకు పర్యావరణ హితమైన మట్టి వినాయక ప్రతిమలతో గణేశ్ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేసిన యువకులను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో వరద భాదితులను ఆదుకునేందుకు రూ.1.10 లక్షలను అందజేసిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో దాతలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని కలిగించొద్దు..


మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 5: ప్రతిఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి వినాయక ప్రతిమలు ప్రతిష్ఠించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సూచించారు. గురువారం పరిగిలో పూడూరు మాజీ జెడ్పీటీసీ మలిపెద్ది మేఘమాల-ప్రభాకర్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసి రసాయన రంగులు వేసిన విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువులలో నీరు కలుషితమవుతాయని, పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్ఠించే విధంగా ప్రతిఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పరిగి అధ్యక్షుడిగా ఎన్నికైన పొలిశెట్టి మధుసూదన్‌ను మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన నియోజకవర్గ కన్వీనర్‌గా భాస్కర్



పరిగి, సెప్టెంబర్ 5 : సేవాలాల్ సేన పరిగి నియోజకవర్గ కన్వీనర్‌గా పాత్లావత్ భాస్కర్, సేవాలాల్ యువసేన కన్వీనర్‌గా తులసీరామ్‌లను సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు జాటోవత్ శంకర్‌నాయక్ నియమించారు. అలాగే జిల్లా సేవాలాల్ సేన సలహాదారుగా కొర్ర బాలకృష్ణను నియమించి ఈ మేరకు వారికి నియామక పత్రాలను అందజేశారు.

## పరిగి ఎంపీడీవోగా ఎంఏ కరీం బాధ్యతలు


కరీంను సన్మానిస్తున్న ఎంపీవో విజయకుమార్, కార్యాలయ ఉద్యోగులు

పరిగి, సెప్టెంబర్ 5: పరిగి ఎంపీడీవోగా ఎంఏ కరీం గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కులకచర్ల ఎంపీవోగా పనిచేస్తున్న కరీంను రిడిప్లోయ్‌మెంట్ పద్ధతిన పరిగి ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఆయన ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఎంపీవో ఎం.విజయకుమార్ నుంచి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపీవో విజయకుమార్ బషీరాబాద్ ఎంపీడీవోగా నియమితులవడంతో గురువారం పరిగి నుంచి రిలీవ్ అయ్యారు. నూతన ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన కరీంను ఎంపీవో విజయకుమార్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ సుబాన్ సన్మానించారు. అనంతరం తహసీల్దార్ ఆనంద్‌రావు ఎంపీడీవో కరీంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పోరాట ఫలితంగానే కొత్తూరుకు డబుల్ రోడ్డు


రోడ్డు పనులపై హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, ప్రజలు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 5 : పోరాటాల ఫలితంగానే నాగిరెడ్డిపల్లి నుంచి కొత్తూరుకు ప్రభుత్వం డబుల్ రోడ్డును మంజూరు చేసిందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, కేఎన్‌పీఎస్ నాయకుడు లక్ష్మయ్య అన్నారు. గురువారం వారు కొత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ డబుల్ రోడ్డును మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కొత్తూరు నుంచి దేవనూరు వరకు కూడా డబుల్ రోడ్డును మంజూరు చేసి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దేవనూరు నుంచి కొత్తూరు వరకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో తాండూరు నుంచి కొత్తూరుకు ఆర్టీసీ బస్సు రావడం లేదని, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. డబుల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి బస్సు సర్వీసును పునరుద్ధరించి విద్యార్థులు, ప్రజల కష్టాలకు విముక్తి కలిగించాలని, లేకుంటే ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఢాక్యానాయక్, భీంరెడ్డి, బాలప్ప, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు...

కులకచర్ల, సెప్టెంబర్ 5 : బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురు వారం స్వామివారి హుండీ లెక్కింపు ఈవో సుధాకర్, దేవాలయ చైర్మన్ నర్సమ్మారాము ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన చిన్నజాతరకు వచ్చిన హుండీని దేవాలయ పర్యవేక్షకులు మధుబాబు, ధర్మకర్తల మండల సభ్యులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది లెక్కించగా రూ.2,85,320లు వచ్చినట్లు తెలిపారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై వేటు

పెద్దేముల్, సెప్టెంబర్ 5 : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు పంచాయతీ కార్య దర్శులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పెద్దేముల్ మండల ఎంపీడీవో జర్నప్ప తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని ఓమ్లా నాయక్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెంకట చైతన్య సెలవులు మంజూరు పొందకుండా విధులకు గైర్హాజరు అయినందున సస్పెన్షన్‌కు గురయ్యారు.
అదేవిధంగా ఇందూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె.కిశోర్‌కుమార్ కూడా అనుమతులు లేకుండా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినందున సస్పెన్షన్‌కు గురయ్యారు. వెంకట చైతన్య స్థానంలో జయ రాంతండా (ఓ) పంచాయతీ కార్యదర్శి రజితకు అదనపు బాధ్యతలను, కిశోర్ కుమార్ స్థానం లో పంచాయతీ కార్యదర్శి బలరాంకు డిప్యుటేషన్‌పై ఇందూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కలెక్టర్ ప్రతీక్ జైన్ నియమించారన్నారు.

## ముసాయిదా జాబితా ప్రక్రియ రీ షెడ్యూల్

పెద్దేముల్, సెప్టెంబర్ 5 : రాష్ట్రంలో వారం రోజులుగా భారీ వర్షాలు కురిసి వరదలు రావడం కారణంగా జిల్లాస్థాయి, గ్రామ స్థాయి అధికారులు రక్షణ, పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున ముసాయిదా ఓటరు జాబితా తయారీ ప్రక్రియ రీ-షెడ్యూల్ చేసినట్లు పెద్దేముల్ మండల ఎంపీడీవో జర్నప్ప తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాను రీ-షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 13న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, 14 నుంచి 21 వరకు అభ్యంతరాల స్వీకరణ, 19న మండల స్థాయి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం, ఈ నెల 26న జిల్లా పంచాయతీ అధికారితో ఓటరు జాబితాపై స్వీకరించిన అభ్యంతరాల పరిష్కారం,ఈ నెల 28న గ్రామ పంచాయతీ ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్ ఆకస్మిక తనిఖీ


మంబాపూర్ అంగన్‌వాడీ సెంటర్-2లో గర్భిణులు, బాలింతలకు సూచనలను చేస్తున్న తాండూరు సీడీపీవో కాంత రావు

పెద్దేముల్, సెప్టెంబర్ 5 : వయస్సు కంటే ఎత్తు, బరువులు తక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రతిరోజూ క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని తాండూరు సీడీపీవో కాంతరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోగల అంగన్‌వాడీ సెంటర్-2ను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై జాగ్రత్తలను పాటించాలన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రిపాలు అత్యంత శ్రేయస్కరం,ఆరోగ్యకరమన్నారు.అనంతరం ఇదివరకు అంగన్‌వాడీ టీచర్ తీసుకొన్న విద్యార్థుల బరువులు, ఎత్తులను, వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తాండూరు ఏసీడీపీవో శ్రీలక్ష్మి, సూపర్ వైజర్ సునితా, అంగన్‌వాడీ టీచర్ భారతి, ఆయా మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్...



కులకచర్ల, సెప్టెంబర్ 5 : మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ టీచర్ పండరీ బాయి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహారం వలన కలిగే లాభాల గురించి వివరించారు. ఆకుకూరలు తినాలని, ఆకుకూరల్లో పోషక విలువలు మెండుగా ఉంటాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందుతుందని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంద్రయ్య, హెల్త్‌అసిస్టెంట్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి సుమలత, ఉపాధ్యాయులు లలిత, రజిత, సుమతి పాల్గొన్నారు.



కొడంగల్, సెప్టెంబర్ 5 : మున్సిపల్ చైర్మన్ జగ దీశ్వర్‌రెడ్డి గురువారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్‌ను కలిసి మట్టి వినాయకుడి విగ్రహాన్ని అందజేశారు.

## కొణతం దిలీప్‌ను విడుదల చేయాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 5 : పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ కొడంగల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జి నెహ్రూ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ దిలీప్ అరెస్టు అక్రమమని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ అసమర్థతను దిలీప్ ప్రశ్నించడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని నెహ్రూనాయక్ ఆరోపించారు. పోలీసులు కనీస సమాచారం, కారణా లు చెప్పకుండా దిలీప్‌ను బలవంతంగా లాక్కెళ్లడం సమర్థనీయం కాదని అన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

మర్పల్లి, సెప్టెంబర్ 5: మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన మర్పల్లి తండాలో కెలూత్ హమ్యా నాయక్ బుధవారం మృతి చెందింది.. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుగు రామేశ్వర్ గురువారం తండా వాసులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ.ఐదు వేలు అందజేశారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ పాండు నాయక్, గోపాల్ నాయక్, ధన్‌సింగ్, వసంత్, దామో దర్, మొల్లయ్య, శేఖర్, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All

**PLOT FOR SALE**
★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగుళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

**FARM PLOT SALE**
★ యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి|| 7780483434.
NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT AT CHEVELLA**
**E.P.NO. 9 OF 2022**
**IN**
**O.S.NO. 227 OF 2018**
**BETWEEN:**
Bhupathiraju Deepa
DHR / Plaintiff
**AND**
Mothkuri Shobha
JDR / Defendant
**NOTICE**
To
Smt. Mothkuri Shobha, W/o. M.Narsimha Chary, Aged about 52 years, Occ: House hold, R/o. Rajender Nagar Colony, Ramayampet, Medak District. Now, presently Residing at H.No. 5-9/1, Market Road, Shankerpally, Ranga Reddy District.
Take notice that the above E.P.No. 9 of 2022 in O.S. 227/2018 is posted to 09-09-2024 before the Hon'ble Junior Civil Judge, Chevella for your appearance, as such you have to appear either in person or through advocate on the date mentioned above by 10-30 A.M., failing which you will be set exparte and the Court will take further proceedings as per the C.P.C.
BY COURT ORDER
**Sd/- G.Lava Kumar, D.Chandraiah,** Advocates
Counsels for DHR / Plaintiff